15-03-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీకు ఎటువంటి తండ్రి లభించారంటే, తండ్రి, టీచరు, సద్గురువు ముగ్గురూ ఒక్కరే, అందుకే ఇప్పుడు భ్రమించడం మాని సత్యాతి-సత్యమైన సంపాదనలో నిమగ్నమవ్వండి"

ప్రశ్న:- కొత్త ప్రపంచంలో రాజ్యం చేసేందుకు యోగ్యులుగా ఎవరవుతారు?

జవాబు:- ఎవరైతే ఇప్పుడు సర్వశక్తివంతుడైన తండ్రి నుండి సర్వశక్తులను ప్రాప్తి చేసుకుంటారో, వారు. పిల్లలైన మీరు ఆత్మిక యోధులు. తండ్రి మతముపై తమ రాజధానిని స్థాపన చేసుకుంటున్నారు. తండ్రి మీకు శ్రీమతాన్ని ఇస్తారు - యోగబలంతో మీరు విజయాన్ని ప్రాప్తి చేసుకోండి.

ప్రశ్న:- ఏ పిల్లల యొక్క ప్రతి అడుగులోనూ సంపాదన జమ అవుతుంది?

జవాబు:- ఎవరైతే ప్రతి కర్మను శ్రీమతంపై చేస్తారో, వారి ప్రతి అడుగులో సంపాదనే సంపాదన ఉంటుంది. స్మృతిలో ఉండడం కూడా సంపాదనే, సేవ చేయడం కూడా సంపాదనే, యజ్ఞ సేవ చేయడం కూడా సంపాదనే.

గీతము:- ఓం నమః శివాయ...

ఓంశాంతి. ఇప్పుడు పిల్లలైన మీకు తెలిసింది, ఒకరేమో లౌకిక తండ్రి అని, ఇంకొకరు పారలౌకిక తండ్రి అని. ఎప్పుడైనా, ఏదైనా దుఃఖం కలిగినప్పుడు పారలౌకిక మాతా-పితలను స్మృతి చేయడం జరుగుతుంది. కొందరు కేవలం పరమాత్మను స్మృతి చేస్తారు, కొందరు అంటారు, నీవే తల్లివి తండ్రివి... ఎవరైనా మాతను స్మృతి చేసినా, చేయకపోయినా కానీ, ఎప్పుడైతే గాడ్ ఫాదర్ అని అంటారో, అప్పుడు మాత తప్పకుండా ఉండనే ఉంటారు. పిల్లలు తల్లి లేకుండానైతే జన్మించలేరు కూడా. కనుక వారు పారలౌకిక తల్లి తండ్రి, వారినే స్మృతి చేయడం జరుగుతుంది. తప్పకుండా వారు ఏదో సుఖాన్ని ఇచ్చి వెళ్ళారు. భారత్ సుఖధామంగా ఉండేది, స్వర్గంగా ఉండేది అని గుర్తుకొస్తుంది. లౌకిక తల్లిదండ్రుల నుండి దుఃఖం లభిస్తుంది, అందుకే పారలౌకికమైనవారిని స్మృతి చేయడం జరుగుతుంది ఎందుకంటే వారి నుండి చాలా సుఖం లభిస్తుంది. నరకంలో ఉన్నారు, అందుకే స్మృతి చేస్తారు, మళ్ళీ స్వర్గంలోకి వెళ్ళి సుఖపు గనులను పొందాలి అని. గురువులైతే జప తపాదులు, భక్తి మొదలైనవి చేయండి అని చెప్తారు. బాబా అయితే ఇటువంటి మతాన్ని ఇవ్వరు. లౌకిక తండ్రి అయితే అంటారు, చదువుకునేందుకు టీచరు వద్దకు వెళ్ళండి అని, తర్వాత వానప్రస్థ అవస్థకు చేరుకున్నప్పుడు గురువు వద్దకు వెళ్ళండి అని అంటారు. బాబా అయితే మీకు అలా చెప్పరు. చూడండి, లౌకికమైనవారికి మరియు పారలౌకికమైనవారికి ఎంత తేడా ఉంది. వారు ఎంతగా భ్రమింపజేస్తారు, వీరైతే అంటారు, నేను మీ తండ్రిని కూడా, టీచరును కూడా, గురువును కూడా, కావున మిమ్మల్ని ఎలా భ్రమింపజేస్తాను? ఇక్కడ వీరే ముగ్గురూ, అందుకే వీరిని అందరూ స్మృతి చేస్తారు. మనుష్యులైతే భక్తి మార్గంలో చాలా ఎదురుదెబ్బలు తింటారు. జ్ఞాన మార్గంలో ఎదురుదెబ్బలు తినే విషయమే లేదు. ఇది భక్తి మరియు జ్ఞానము, దుఃఖము మరియు సుఖము యొక్క ఆట తయారై ఉంది, దీనిని పిల్లలకు అర్థం చేయిస్తారు. హద్దు టీచరు హద్దు చదువును చదివిస్తారు. అనంతమైన టీచరునైన నేను, మీకు అనంతమైన చదువును చదివిస్తాను. ఇది మృత్యులోకం అని మీకు తెలుసు. వారు ఏ చదువునైతే చదివిస్తారో, అది పాత ప్రపంచం కోసము మరియు మనం ఏదైతే చదువుతామో, అది కొత్త ప్రపంచం కోసము. ఈ ప్రపంచం రోజు రోజుకు పాతదిగా అవుతూ ఉంటుంది, ఇందులో సుఖం ఎప్పుడూ లభించేదే లేదు. సుఖము మరియు దుఃఖము, ఈ ఆట ఎలా తయారై ఉంది అనేది తండ్రే అర్థం చేయిస్తారు. తండ్రి ఆత్మలతో మాట్లాడుతారు - పిల్లలూ, మీరే సుఖంలో ఉండేవారు, తర్వాత ఎప్పుడైతే రావణుడు ప్రవేశిస్తాడో, అప్పుడు నెమ్మది-నెమ్మదిగా దుఃఖం మొదలవుతుంది. తర్వాత కల్పం యొక్క సంగమములో వచ్చి మిమ్మల్ని సుఖంలోకి తీసుకువెళ్తాను. ఇప్పుడు మీ బుద్ధి తాళం తెరిచి ఉంది, అందుకే, ఈ విషయాలన్నీ యథార్థమైనవని, వీటిని తండ్రి తప్ప ఎవ్వరూ వినిపించలేరని మీకు తెలుసు. బాబానే వచ్చి పిల్లలైన మీకు సుఖాన్ని ఇస్తారు. ఆత్మ అవినాశీ అని, ఈ శరీరాన్ని అయితే మార్చవలసి ఉంటుందని ఇప్పుడు మీకు తెలుసు. పరమాత్మ కూడా పరమ ఆత్మ, వారి పేరు శివ్, మనుష్యమాత్రులు అందరూ ఎవరైతే ఉన్నారో, వారికి రచయిత. ఇక్కడ అందరూ హద్దు రచయితలు. బాబా అనంతమైన రచయిత.

సత్యయుగం నుండి మొదలుకొని కలియుగం వరకు మీకు ఏ తండ్రులైతే లభించారో, వారు హద్దు తండ్రులు. సత్యయుగంలో మీకు ప్రారబ్ధము ఉంటుంది. అక్కడ మీకు ఒక తండ్రి మరియు ఒక కుమారుడు ఉంటారు.

కలియుగంలో ఒక తండ్రికి 8-10 మంది పిల్లలు ఉంటారు. ప్రజాపిత బ్రహ్మాను చూడండి, ఎంతమంది పిల్లలున్నారు. కానీ వారు ముఖ వంశావళి, ఎవరైతే బి.కె.లుగా అవుతారో, వారు తర్వాత సత్యయుగంలోకి వెళ్ళి దేవతలుగా అవుతారు. ఆ లౌకిక తండ్రి, టీచరు, గురువు అందరూ హద్దు విషయాలను వినిపిస్తారు, ఈ పారలౌకిక తండ్రి అనంతమైన విషయాలను వినిపిస్తారు. కొత్త విషయాలను తండ్రి, పిల్లల ఎదురుగానే మాట్లాడుతారు. ఇంట్లో ఉంటూ కూడా, మీరు ఈ కొత్త శిక్షణను ప్రాప్తి చేసుకోండి. ఇది భగవంతుని పాఠశాల. ఇది శ్రీమద్భగవద్గీతా పాఠశాల అనగా జ్ఞానం యొక్క గీతము, దీనిని మీరు మాత్రమే వింటారు. జ్ఞానసాగరుడైన తండ్రే వచ్చి మిమ్మల్ని జ్ఞాన-జ్ఞానేశ్వరీలుగా తయారుచేస్తారు. మమ్మాను జ్ఞాన-జ్ఞానేశ్వరి అని అంటారు. మానవాళి యొక్క వంశ వృక్షము ప్రారంభమవుతుంది. మొదట ప్రజాపిత బ్రహ్మ ఉంటారు, ఆ తర్వాత జగదంబ. మొట్టమొదట బ్రాహ్మణులను రచిస్తారు, తర్వాత దేవత, క్షత్రియ, వైశ్య, శూద్రులు ఉంటారు. జగదంబది కూడా పెద్ద పదవి. కానీ వారి గురించి ఎవరికీ తెలియనే తెలియదు. లెక్కలేనన్ని దేవీల చిత్రాలను తయారుచేసారు. వాస్తవానికి 8-10 భుజాలు కలిగిన మనుష్యులు ఎవరూ ఉండనే ఉండరు. విష్ణువుకు 4 భుజాలను చూపిస్తారు కానీ 4 కాళ్ళను చూపించరు. ఇదంతా బొమ్మలాట. కలకత్తాలో చాలా దేవీలను తయారుచేస్తారు, చాలా ఖర్చు చేస్తారు. తినిపించి, తాగించి, తర్వాత వెళ్ళి ముంచేస్తారు, ఇదంతా భక్తి మార్గము. మనమే దేవీ-దేవతలుగా ఉండేవారము, తర్వాత అసురులుగా అయ్యాము, మళ్ళీ తండ్రి వచ్చి దేవీ-దేవతలుగా తయారుచేస్తారని మీకు తెలుసు. ఇప్పుడిది భ్రష్టాచారీ ప్రపంచము. గవర్నమెంట్ కూడా చెప్తుంది, కానీ మీరు పతితులా అని నేరుగా అడిగినట్లయితే అంగీకరించరు. అరే, మీరు పతితపావనుడిని పిలుస్తారు, అందరూ పిలుస్తారు, యథా రాజా రాణి తథా ప్రజా. సన్యాసులు పవిత్రంగా అవుతారు, ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. భారత్ వంటి పవిత్ర ఖండము ఏదీ ఉండనే ఉండదు, అందుకే దానిని సత్య ఖండము అని అంటారు, అదే మళ్ళీ అసత్య ఖండముగా అవుతుంది. భారత్ ను పావనంగా తయారుచేసే తండ్రి భారత్ లోనే వస్తారు. భారత్ లోనే శివుని అవతరణ జరుగుతుంది. సోమనాథ మందిరాన్ని ఎంత భారీగా నిర్మించారు. భారతవాసులే నిర్మించారు, వారిని తండ్రి ఇంతటి షావుకార్లుగా తయారుచేసారు. తండ్రి అయితే ఇక్కడ పతిత ప్రపంచంలోకి మరియు పతిత శరీరంలోకి వస్తారు, పావనంగా తయారుచేయడానికి. కానీ చాలా మంది పిల్లలు అసలు గుర్తించనే గుర్తించరు ఎందుకంటే సాధారణంగా ఉన్నారు. మళ్ళీ భక్తి మార్గంలో మీ వద్ద ధనం చాలా ఉంటుంది కనుక వజ్ర-వైఢూర్యాల మందిరాలను మీరు నిర్మిస్తారు. సత్యయుగంలోనైతే లెక్కలేనంత ధనముంటుంది. అక్కడ ధనానికి లెక్క ఉండదు, లెక్కలేనంత ధనముంటుంది. కనుక తండ్రి ఎవరినైతే షావుకార్లుగా తయారుచేస్తారో, వారు ఎంత పెద్ద స్మృతి చిహ్నాన్ని తయారుచేస్తారు. ఎవరైతే మొదట లక్ష్మీ-నారాయణులుగా ఉండేవారో, వారే 84 జన్మలను అనుభవిస్తారు. నంబరువన్ లో వారే పడిపోతారు, భక్తులుగా అవుతారు. కనుక ఎవరైతే తయారుచేసారో, వారి స్మృతి చిహ్నాలనే నిర్మిస్తారు. లక్ష్మీ-నారాయణులు వికర్మాజీతులుగా అయ్యారు, మళ్ళీ వారే వికర్మలు చేసేవారిగా అవుతారు. కనుక వారి బాధ్యత ఏమిటంటే, మొదట ఎవరైతే ఆ విధంగా తయారుచేసారో, వారిని పూజించడము. సోమనాథ మందిరం ఎంత ఫస్ట్ క్లాస్ గా ఉండేది - ఎవరైతే దోచుకున్నారో, వారైతే మరణించారు. ఇకపోతే, గుర్తులు మిగిలి ఉన్నాయి. ఇప్పుడు మీకు తెలుసు, మనమే పూజ్యులుగా అవుతున్నాము, మళ్ళీ పూజారులుగా అవుతాము, అప్పుడు మందిరాలను నిర్మించడం మొదలుపెడతాము. కేవలం ఒక మందిరమే ఉండదు. ఎలాగైతే ఇంట్లో గురుద్వార్ ను తయారుచేస్తారో, అలా రాజులు తమ ఇళ్ళల్లో కూడా మందిరాలను తయారుచేస్తారు. మొదటి నంబరులో ఎవరో గురుద్వార్ ను తయారుచేసి ఉంటారు, తర్వాత భక్తి మార్గం మొదలవుతుంది. మొదట అవ్యభిచారీ భక్తి చేస్తారు, ఆ తర్వాత వ్యభిచారీ భక్తి. ఈ రోజుల్లోనైతే మనుష్యులు తమ పూజను కూడా చేయించుకుంటారు, దానిని భూత పూజ అని అంటారు. భూత పూజ కూడా ప్రపంచంలో ఎంతో ఉంది, ఎలా తోస్తే అలా చిత్రాలను తయారుచేస్తూ ఉంటారు. భక్తి మార్గం కదా. ఇప్పుడు మీ బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. తండ్రి సంగమంలో ఒక్కసారి మాత్రమే వచ్చి జ్ఞానాన్ని ఇస్తారు. శాస్త్రాలలోనైతే అనేక అవతారాలు రాసేసారు. అవతారము అనేది ఒక్కటే ఉంటుంది. నిజానికి ఆత్మ కూడా అవతరిస్తుంది కానీ మనుష్యులను అవతారము అని అనరు. ఒక్క నిరాకార తండ్రియే అవతారము, వారిని మొత్తం ప్రపంచమంతా పిలుస్తుంది. తండ్రి అయితే ఒక్కరే ఉంటారు కదా, వారు పరంధామంలో ఉంటారు. కనుక తల్లి కూడా కావాలి. మరి తల్లి కూడా పరంధామంలో ఉంటారా? ఉండరు. తల్లి-తండ్రి యొక్క ప్రశ్న ఇక్కడ ఉంటుంది. తండ్రికి ఇక్కడ రచించాల్సి ఉంటుంది, అందుకే బాబా, మీరు వచ్చి స్వర్గాన్ని రచించండి అని అనంతమైన బాబాను స్మృతి చేస్తారు. వారిని హెవెన్లీ గాడ్ ఫాదర్ (స్వర్గ రచయిత) అని అంటారు. ఇప్పుడైతే ఎంత దుఃఖము, గొడవలు, కొట్లాటలు ఉన్నాయి, అందుకే పిలుస్తారు, ఓ గాడ్ ఫాదర్, దయ చూపించండి, ఓ పతిత పావనా రండి, మేమంతా దుఃఖితులుగా, పతితులుగా ఉన్నాము, ఓ బాబా, మళ్ళీ వచ్చి స్వర్గాన్ని, శ్రేష్ఠాచారులను తయారుచేయండి. మీరందరూ భ్రష్టాచారులుగా ఉండేవారు, ఇప్పుడు శ్రేష్ఠాచారులుగా అవుతున్నారు. భ్రష్టాచారులను శ్రేష్ఠాచారులుగా తయారుచేయడము - ఇది ఒక్క

తండ్రి పని మాత్రమే. ఎవరైతే వరల్డ్ గాడ్ ఫాదరో, వారికి పిల్లలందరూ ఈ సమయంలో అనాథలుగా అయిపోయారని తెలుసు. వారిని సనాథులుగా, శ్రేష్ఠాచారులుగా తయారుచేయాలి. 10-20 మంది మనుష్యులనైతే శ్రేష్ఠాచారులుగా తయారుచేయరు. భారత్ శ్రేష్ఠాచారిగా ఉండేది, అప్పుడు దైవీ గవర్నమెంట్ ఉండేది. ఇప్పుడు రావణ రాజ్యం ఉంది కావున 5 వికారాలు ప్రవేశించి ఉన్నాయి. భగవానువాచ, ఒక్క నిరాకారుడినే భగవంతుడు అని అంటారు. ఒక్క గీతను ఖండించడంతో అన్ని శాస్త్రాలు ఖండితమైపోతాయి. తండ్రి అంటారు, నేను మీకు రాజయోగాన్ని నేర్పించినప్పుడు భారత్ స్వర్గంగా తయారయింది. గీతను నేనే వినిపించాను. కృష్ణుడిని మొత్తం ప్రపంచమంతటికీ భగవంతుడు అని అనలేరు. ఆత్మలమైన మన తండ్రి అయితే నిరాకార భగవంతుడు. ఇకపోతే గీతా భగవంతుడు శ్రీకృష్ణుడు అని ఎలా అన్నారు. వ్యాసుడు రాసారని అంటారు. కానీ తండ్రి అంటారు, కొత్త విశ్వం యొక్క రచయిత, జ్ఞానసాగరుడు, పతిత పావనుడినైన నేను. నన్నే ఆత్మలందరూ పిలుస్తారు, ఓ పతిత-పావన పరమాత్మ రండి, వచ్చి నన్ను పావనంగా తయారుచేయండి అని. నిరాకార తండ్రే బ్రహ్మ ద్వారా పావన ప్రపంచం యొక్క స్థాపనను, పతిత ప్రపంచం యొక్క వినాశనాన్ని చేయిస్తారు. ఇక ఎవరైతే పవిత్రంగా అవుతారో, వారే రాజ్య-భాగ్యాన్ని పొందుతారు. మీరు శివ శక్తి సైన్యము, జగదంబ నిమిత్తంగా ఉన్నారు. వారు కూడా శివబాబాతో యోగం జోడించి రావణుడిపై విజయాన్ని పొందేందుకు శక్తిని తీసుకుంటున్నారు. భారత్ లోనే రావణ రాజ్యముంది, భారత్ లోనే రావణుడిని కాలుస్తారు. భారత్ శ్రేష్ఠాచారిగా ఉండేది, ఇక్కడ కలియుగంలో భారత్ భ్రష్టాచారిగా ఉంది. ఇదే ఆట. భ్రష్టాచారి నుండి శ్రేష్ఠాచారిగా మరియు శ్రేష్ఠాచారి నుండి భ్రష్టాచారిగా. ఈ చక్రం ఎలా తిరుగుతుంది, ఇవి బాగా అర్థం చేసుకోవాల్సిన విషయాలు.

మనం అన్నీ చేసుకుంటూ తండ్రి శ్రీమతంపై భారత్ ను స్వర్గంగా తయారుచేస్తున్నామని పిల్లలైన మీకు తెలుసు. మీరు ఆత్మిక యోధులు, యోగబలము కలవారు. సర్వశక్తివంతుడైన తండ్రి మతముపై తమ రాజధానిని స్థాపన చేసుకుంటున్నారు. యోగబలంతో మీరు విజయాన్ని పొందగలరు అని తండ్రి మతమును ఇస్తారు. యోగంలో ఉండడము - ఇది కూడా సంపాదనే. యజ్ఞ సేవ చేయడము, ఇది కూడా సంపాదనే. మిగిలినవారంతా మనుష్యుల మతముపై నడుస్తున్నారు మరియు మీరు సర్వశక్తివంతుడైన తండ్రి మతముపై నడుస్తున్నారు, ఇతరులెవ్వరూ విశ్వంపై విజయాన్ని పొందలేరు. ప్రపంచంపై రాజ్యం చేసే పాత్ర డ్రామాలో వారికి లేనే లేదు. ఇవి అత్యంత పెద్ద మరియు సాధారణ విషయాలు. ప్రదర్శినీల ద్వారా ఇప్పటివరకు అంతగా అర్థం చేసుకోకపోయినా ప్రజలు వెలువడుతూ ఉంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ప్రతి కర్మ శ్రీమతంపై చేయాలి. స్మృతిలో ఉంటూ యజ్ఞ సేవ చేస్తూ తమ సంపాదనను జమ చేసుకోవాలి.

2. భ్రమించడాన్ని వదిలి భవిష్య కొత్త ప్రపంచం కోసం చదువును చదువుకోవాలి. జ్ఞానాన్ని ధారణ చేసి జ్ఞాన-జ్ఞానేశ్వరులుగా, జ్ఞాన-జ్ఞానేశ్వరీలుగా అవ్వాలి.

వరదానము:- అమృతవేళ తమ మస్తకంపై విజయ తిలకాన్ని దిద్దుకునే స్వరాజ్యాధికారి సో విశ్వరాజ్యాధికారి భవ

రోజూ అమృతవేళ తమ మస్తకంపై విజయ తిలకాన్ని అనగా స్మృతి తిలకాన్ని దిద్దుకోండి. భక్తికి గుర్తు తిలకము మరియు సౌభాగ్యానికి గుర్తు కూడా తిలకము, రాజ్యాన్ని ప్రాప్తి చేసుకునేందుకు గుర్తు కూడా రాజ్యతిలకము. ఎప్పుడైనా ఏదైనా శుభ కార్యంలో సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు వెళ్ళే, వెళ్ళే ముందు తిలకాన్ని పెడతారు. మీ అందరికీ కూడా తండ్రి తోడు యొక్క సౌభాగ్యం ఉంది, అందుకే అవినాశీ తిలకము ఉంది. ఇప్పుడు స్వరాజ్యం యొక్క తిలకధారులుగా అయినట్లయితే భవిష్యత్తులో విశ్వ రాజ్యం యొక్క తిలకం లభిస్తుంది.

స్లోగన్:- జ్ఞానము, గుణాలు మరియు శక్తులను దానం చేయడమే మహాదానము.

అమూల్యమైన జ్ఞాన రత్నాలు (దాదీల పాత డైరీల నుండి)

ఏ సమయంలోనైతే ఎవరైనా దైవీ వత్సలు, నేను తనువు, మనసు, ధనం సహితంగా యజ్ఞంలో స్వాహా అయ్యాను అనగా అర్పితమయ్యాను అని భావిస్తారో, ఆ సమయము నుండి అర్పితమైన ఆ వత్సలో నాది అనేది ఏదీ ఉండదు. అంతా యజ్ఞ సేవలోకి వచ్చేస్తుంది. అందులో కూడా తనువు మరియు మనసు అయితే దగ్గరగా ఉంటాయి, ధనం ఎంతైనా వేరు. కనుక తనువును, మనసును యజ్ఞ సేవలో పెట్టడమే శుద్ధ సేవ. ఒకవేళ తనువు, మనసు, ధనం యజ్ఞంలో అనగా ఈశ్వరుని కోసమేనని అన్నట్లయితే, ఇక తమకంటూ ఏదీ ఉండజాలదు మరియు మనసు ఎటువంటి మాయ యొక్క అశుద్ధ సంకల్పాల వైపు పరుగెత్తలేదు ఎందుకంటే ఈశ్వరునికి అర్పించారు, ఈశ్వరుడేమో శుద్ధమైనవారు, శాంతి స్వరూపుడు. కనుక ఆ మనసు రూపీ గుర్రాన్ని ఎటువంటి అశుద్ధ సంకల్పం వైపుకు పరుగెత్తించకుండా తమ వశంలో ఉంచుకుంటారు. ఒకవేళ మాయ చేతికి ఇచ్చినట్లయితే మాయ వెరైటీగా ఉన్న కారణంగా రకరకాలుగా తోస్తూ ఉంటుంది. ఇక అనేక రకాల వికల్పాలు వచ్చి మనసుపై దాడి చేస్తాయి. కనుక వారు ఏమని అర్థం చేసుకోవాలంటే, ఇప్పటికీ నాలో ఏమైనా నాది అనేది మిగిలి ఉందా? ఎందుకంటే ఒకవేళ యజ్ఞం కోసం స్వాహా అయ్యింది అంటే ఇక పవిత్రంగా అయినట్లు. ఇక యజ్ఞ సేవలో తప్ప ఇంకెటువైపు తనువు, మనసు పని చేయలేవు, అందుకే ఈ అతి గుహ్యమైన మరియు సూక్ష్మమైన రహస్యాన్ని అర్థం చేసుకుని స్వయంపై చాలా అటెన్షన్ పెట్టి జాగ్రత్తగా నడుచుకోవాలి. అచ్ఛా - ఓంశాంతి.